## ఆర్.బి.కే యూనిట్‌గా ఈ క్రాప్ నమోదు : మంత్రి బొత్స

విశాలాంధ్ర - విజయనగరం : రైతులు సాగు చేస్తున్న భూమిని వర్గీకరించుకొని కోర్ట్ కేసులు ఉన్నవి తప్ప మిగిలినవన్నీ ఈ క్రాప్ నమోదు చేయాలనీ రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఈనామ్ భూముల్లో పండించినా, దేవాదాయ , డి ఫారం భూముల్లో పండించినా పంట ఉంటె ఈ క్రాప్ నమోదు కావాలని, రైతు పేరుకు ఎదురుగా పండించే భూమి వివరాలను నమోదు చేయాలనీ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం ఏ ఏ బి అధ్యక్షులు వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా మంత్రి హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ రెండు గ్రామాల సరిహద్దుల్లో ఉన్న భూముల ఈ క్రాప్ చేయవలసి వస్తే సచివాలయ పరిధిని కాకుండా ఆర్.బి.కే పరిధిని పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. ఆర్,బి.కే పరిధి లో చెల్లింపులన్నీ ఆన్లైన్ లోనే జరగాలని తెలిపారు. సీజన్ ప్రారంభానికి ముందే ఎరువులు, విత్తనాలను పోసిషన్ చేసుకోవాలని ఆదేశించారు. సరఫరా లో ఎలాంటి తేడాలు జరగకుండా సక్రమంగా జరిగేలా పర్యవేక్షించడానికి ఒక టాస్క్ ఫోర్సు కమిటీ లను ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కు సూచించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ జలాశయాల్లో ఉన్న నీటి నిల్వల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తోటపల్లి వద్ద ప్రస్తుతం 450 క్యూసెక్కుల ఇన్ఫ్లో ఉందని ఈ ఈ రామచంద్ర రావు వివరించారు. ఆంద్ర, తాటిపూడి లో కూడా 50 శాతం నీటి నిల్వలే ప్రస్తుతం ఉన్నాయని ఈఈలు తెలిపారు. జూన్ మొదటి వారం లో నీటిని విడుదల చేసేందుకు సిద్ధంగా ఉండాలని చైర్మన్ ఆదేశించారు. ఈ సమావేశం లో పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్, ఎం.ఎల్.సిలు ఇందుకూరి రఘురాజు, డా.సురేష్ బాబు, డి.సి.ఎం..ఎస్. చైర్మన్ డా. భావనా అవానప్పు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జే.సి మయూర్ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామా రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ మీనాకుమారి, మార్క్ఫెడ్ డి.ఎం విమల, ఏ ఏ బి సభ్యులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీతం కళాశాలను సందర్శించిన ప్రొఫెసర్ శాంతమ్మ

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ రెడ్డీస్ పారిశ్రామిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు ప్రొఫెసర్ సి.హెచ్.శాంతమ్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె విద్యార్థులకు ప్రేరణ కలిగించేలా తన జీవిత అనుభవాలను పంచుకున్నారు. దేవుడు మనుషుల అందరికీ అన్ని అవయ వాలను, తెలివితేటలను, శక్తిసామర్థ్యాలను సమానంగా ఇచ్చినప్పటికీ కొందరు అనవ సరమైన విషయాల పైన సమయాన్ని వృధా చేస్తున్నారన్నారు. అలా కాకుండ కాలాన్ని సద్విని యోగం చేసుకోవాలని, సమస్య ఎక్కడ ఉంటుందో దాని పరిష్కారం కూడా అక్కడే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణ్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.హెచ్. వెంకటలక్ష్మి మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

### టీటీడీ చైర్మన్, వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణ పరిధిలోని పూల్ బాగ్ రోడ్ జగన్నాథ ఫంక్షన్ హాల్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు (చిన్న శీను) అధ్యక్షతణ ఏర్పాటు చేయటం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మరియు విద్యా శాఖా మంత్రి బొత్స పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనా రాయణ, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ ప్రతిష్టా త్మక మైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు ఎంతో మంది మత్స్య కారులకు ఉపయోగపడే జట్టి ప్రారంభోత్సవం తో పాటుమరియు కొన్ని అభివృద్ధి కార్య క్రమాలు శంకుస్థాపన చేయు టకు మే 3న విచ్చేయు చున్నసందర్భంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరి గిందని ఈ సభను విజయ వంతం చేయుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లన్నారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం, జిల్లాలో ఉన్న ముఖ్య నేతలతో ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు. సంక్షేమం అభివృద్ధి కోసమే కేవలం వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దళారులు లంచగొండితనం లేకుండా రాష్ట్రాన్ని ఇప్పటి వరకు అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రులు బూడి ముత్యాల నాయుడు, పీడిక రాజన్నదొర, ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఎమ్మెల్యేలు బడుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పల నరసయ్య, అవంతి శ్రీనివాస్, అప్పలనాయుడు, ఎంఎల్ సి లు ఇందుకూరి రఘురాజు, సురేష్ బాబు తదితర నేతలు పాల్గొన్నారు

## సుందరాడ సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో శనివారం సుందరాడ సచివా లయంను తనిఖీ చేసిన ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ. ఈ సందర్భంగా ఈ-సర్వీసులు, రిజిస్టర్లు, సఖి గ్రూపుల ఏర్పాటు, మిషన్ అంత్యోదయ మరియు ఎస్.డి.జి.సర్వే, ఫీవర్ సర్వే, బయోమెట్రిక్ హాజరులను పరిశీలన చేసారు. ఎంపీడీఓ మాట్లా డుతూ సిబ్బంది అందరూ సమయ పాలన పాటించాలని, వెల్ఫేర్ మరియు మహిళా పోలీసులు అంగన్వాడీ, మరియు పాఠశాలను నిత్యం పరిశీలిస్తూ ఉండాలని, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, మిషన్ అంత్యోదయ సర్వేలలో సిబ్బంది అందరూ చురుకుగా పాల్గొని పూర్తిచేయాలని, అర్హత వున్న వారందరికీ పి.ఎం.జె.ఏ.వై. కార్డులను అందించాలని సిబ్బందికి, ఫీవర్ సర్వే మరియు హై రిస్క్ గర్భిణీలను గుర్తించి తగు జాగ్రత్తలను పాటించేటట్లు చర్యలను తీసుకోవాలని మిడ్ లెవెల్ హెల్త్ ప్రోగ్రామర్ మరియు ఏ.ఎన్.ఎం.లకు సూచించారు.

## పైడిబాబు ఇలాకాలో గొంపకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - జామి : మండలంలోని జాగరం గ్రామంలో శుక్రవారం రాత్రి తెలుగు దేశం పార్టీ నిర్వహిస్తున్న ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక మండల పార్టీ మాజీ అధ్యక్షుడు రెడ్డి పైడిబాబు అధ్వర్యంలో ఆయన స్వగ్రామమైన జాగరంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నియో జకవర్గ టిడిపి యువ నేత గొంపకృష్ణ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన. గొంపకృష్ణకు ఘన స్వాగతం లభించింది. స్థానిక బస్టాండ్ నుంచి ఆయనకు గ్రామంలోకి వెళ్లే వరకు పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లగుడు రవికుమార్, మాజీ జెడ్పిటిసి బండారు పెద్దబాబు, వేపాడ మండల అధ్యక్షుడు గొంప వెంకట్రావు, భారతి గుమ్మడి భారతి, ఇప్పాక వెంకట త్రివేణి ,మండల తెలుగు యువత అధ్యక్షుడు రాయవరపు శంకర్రావు, చిప్పాడ నాగరాజు, జాగరం తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల లలిత కుమారి సెల్ఫీ ఛాలెంజ్

విశాలాంధ్ర - శృంగవరపుకోట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా శృంగవరపుకోట నియోజకవర్గం పరిధి లోని శృంగవరపుకోట గ్రామ మేజర్ పంచాయతీలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వ్యవసాయ రైతులు, పేద ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ మార్కెట్ సౌలభ్యం కోసం ఈ రైతు బజార్ నిర్మాణాన్ని 2017లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సుమారు రూ.18.40 లక్షల వ్యయంతో నిర్మించానని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వెల్లడించారు. కాగా రైతు బజార్ శిలాఫలకం వద్ద మాజీ ఎమ్మెల్యే లలితకుమారి శనివారం సెల్ఫీ తీసుకొని ప్రభుత్వానికి అభివృద్ధిపై ఛాలెంజ్ విసిరారు.

## బీజేపీ వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాల సిద్ధం కండి : కామేశ్వరరావు

విశాలాంధ్ర - బొబ్బిలి : కేంద్రంలో బీజేపీ ప్రధాని నరేంద్ర మోడీ మతోన్మాద రైతు కార్మిక ఉద్యోగ వ్యతిరేక వితరణ అవలంబిస్తూ అన్ని వర్గాల ప్రజలు గురిచేస్తున్నారని ప్రజా సంఘాలు వామపక్ష పార్టీలు ఐక్యంగా ఐక్య పోరాటాలు చేసి మతోన్మాద బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, కేంద్రంలో బీజేపీ అమలు చేస్తున్న విధానాలతో దేశ ప్రగతికి నష్టం జరుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అన్నారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా గంటి ప్రసాదం భవనంలో శనివారం సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కేంద్రంలో మోడీ అమలు చేస్తున్న విధానాలతో అన్ని రకాల ధరలు పెరుగు తున్నా యన్నారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్ ధరలు పెరగడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో 32 మంది ప్రాణ త్యాగలతో సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయడం అన్యాయమన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేస్తే రిజర్వేషన్లు అమలు కావని, లక్షలాదిమంది కార్మికులు, ఉద్యోగులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై మోడీ ప్రభుత్వం దాడి చేస్తుందన్నారు. రాజ్యాంగ హక్కులు పరిరక్షణకు పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఆహార అలవాట్లు, ఆచారాలపై మోడీ ప్రభుత్వం దాడి చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కారుచౌకగా అమ్మి వేస్తున్నారని విమర్శించారు. సమ్మె హక్కుపై, కార్మికుల హక్కులపై దాడి చేసి కాలరాస్తున్నారన్నారు. ఉపాధి నిధులలో కోత పెట్టి ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ అధికారం లోకి వచ్చిన మోడీ ఖాళీ పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. పెద్దనోట్లు రద్దు చేసి ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారన్నారు. బీజేపీ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే మతోన్మాదాన్ని రెచ్చగొడు తున్నారన్నారు. మోడిని గద్దె దించితేనే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. రాష్ట్రంలో బీజేపీకు బలం లేకపోయిన వైసీపీ, టీడీపీలు బీజేపీ విధానాలకు మద్దతు ఇస్తున్నారన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకించకపోవడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్, సిపిఎం నాయకులు పి.శంకరరావు, ఎస్.గోపాలం తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు మహిళలు అరెస్ట్

విశాలాంధ్ర- విజయనగరం క్రైమ్ : బార్య హ్యాండ్ బ్యాగ్ చూడగా 37500 రూపాయలు పోయినట్లు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఈనెల 28న ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు కొత్తవలస 202 కాలనీకి చెందిన పాత నేరస్తుల ఫోటో లను చూపించగా అంధులో ముగ్గరు వ్యక్తులను గుర్తించ డంతో నిగా పెట్టిన పోలీసులు శనివారం గంటా కాశేశ్వరి, మేకల రేవతి, ఆవుల పార్వతి నేరస్తులు ముగ్గురిని ఐస్‌ఫ్యాక్టరీ జంక్షన్ వద్ద అధుపులోకి తీసుకుని చోరీ చేసిన నగదును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ లక్ష్మణరావు తెలిపారు.

**CHANGE OF NAME**

PENTAPATI SANTHI LAKSHMI (old name) D/o Pentapati Kamaraju resident of Gandhi Agencies, Door No. : 6-7-76, Chinna Veedhi, Vizianagaram change my name from Pentapati Santhi Lakshmi (old name) to Pentapati Santha lakshmi (new name) hence forth I am being called as Pentapati Santha lakshmi for all purposes.

pnb Housing Finance Limited
Ghar Ki Baat

అనుబంధం-4-ఎ
స్థిర ఆస్తి(లు) యొక్క ఇ-వేలం బహిరంగ అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం-అమ్మకం ప్రకటన

రిజిస్టర్డ్ ఆఫీస్: - 9 వ అంతస్తు, అంత్రిక్ష్ భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ - 110001, ఫోన్లు: -011-23357171, 23357172, 23705414, వెబ్: - www.pnbhousing.com
పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్. 4వ అంతస్తు, హౌస్ డేవిడ్సన్ షోరూమ్ పైన, రోడ్ నెం. 2, బంజారా హిల్స్, హైదరాబాద్- 500034

[illegible]

| క్ర. సం. | లోన్ నం., రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/హామీదారు(లు)/ చట్టబద్ధవారసుల పేరు (ఎ) | డిమాండ్ చేసిన మొత్తం & తేదీ (బి) | స్వాధీనత స్వభావం (సి) | తనఖాపెట్టిన ఆస్తుల వివరణ (డి) | రిజర్వు ధర (ఆర్‌పి) (ఇ) | ఇఎండి (ఆర్‌పిలో 10%) (ఎఫ్) | బిడ్ సమర్పణకు చివరి తేదీ (జి) | బిడ్ పెంపుదల రేటు (హెచ్) | తనిఖీ తేదీ & సమయం (ఐ) | వేలం తేదీ & సమయం (జె) | తెలిసిన రుణభారాలు/కోర్టు కేసు ఏదైనా (కె) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | HOU/VSKP/0718/552259 బొడ్డేపల్లి అమర్‌నాథ్ బోడెపల్లి అమర్‌నాథ్ ధావాల అనీలసాయి | రూ. 10,93,533.00 & తేదీ: 08-04-2021 | లాంఛన స్వాధీనత | "విజయనగరం జిల్లా, జేటి. సబ్‌రిజిస్ట్రార్ యొక్క యొక్క రిజిస్ట్రేషన్ సబ్ జిల్లాలో నాతవలస రెవెన్యూ గ్రామం, డెంకాడ మండలం, విజయనగరం జిల్లా లోని సర్వే నంబర్లు 35-18, 53-1, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14,15, 16, 17, 54-2, 3, 10, 11, 12, 13, 14, 15, 17, 18, 19, 20, 21, 22, 23, 24, 25, 26, 30, 31, 32, 33, 34, 35, 36, 37, 38, 39, 55-1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15,18,19, 20, 21, 22, 23, 56- 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15,16,17,18,19,20,21,22,23,57- 5, 6, ,7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23, 65-1, 2, 3, 4 ,5 , 6 ,12, 13,14,15,16,17, వ్యాపించి యుండి మరియు తేదీ: 24/4/2018 నాటి ఎల్.పి.నం. 35/2018 ద్వారా వుడా ద్వారా ఆమోదం పొందిన గోల్డెన్ బర్డ్ లేఅవుట్‌లో ప్లాట్ నం.157గా ఉన్న 200 చదరపు గజాలు లేదా 167.22 చదరపు మీటర్ల స్థలం మొత్తంగా. ఎం/ఎస్. ప్రకృతి అవెన్యూస్ సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.147. దక్షిణం: 40-0" వెడల్పు రోడ్డు; తూర్పు :ప్లాట్ నెం. 158; పడమర : ప్లాట్ నెం.156. కొలత: తూర్పు నుండి పడమర (ఉత్తరం వైపు) : 30'-0" అడుగులు లేదా 09.14 మీటర్లు. తూర్పు నుండి పడమర (దక్షిణం వైపు) : 30'-0" అడుగులు లేదా 0.14 మీటర్లు, దక్షిణం నుండి ఉత్తరం (తూర్పు వైపు) : 60'-0" అడుగులు లేదా 18.29 మీటర్లు దక్షిణం నుండి ఉత్తరం (పశ్చిమ వైపు) : 60'-0" అడుగులు లేదా 18.29 మీటర్ల విస్తీర్ణం: 200 చ.గజాలు." | రూ. 15,30,000 | రూ. 1,53,000 | తేదీ: 29-05-2023 సమయం: ఉ.10.00 గం. నుంచి సా.5.30 గం.లు | 20 వేల రూపాయలు | తేదీ: 22-05-2023 సమయం: ఉ.10.00 గం. నుంచి సా.5.30 గం.లు | 31-05-2023 ఉ.11.00 గం. నుండి మ.2.30 గం.లు | నిల్ |

[illegible] ... మీరు పీఎన్‌బిహెచ్‌ఎఫ్ఎల్ అధీకృత అధికారి/వ్యక్తి కోటేశ్వరరావు తిప్పాని మొబైల్ నెం:8099924422 లేదా www.pnbhousing.com వెబ్‌సైటును చూడండి.

తేదీ: 29.04.2023, ప్రదేశం: విజయనగరం
సం/- అధీకృత అధికారి, ఎం/ఎస్. పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# పార్వతీపురం మన్యం

## జగనన్న ప్రభుత్వానికి ప్రజా మద్దతు చారిత్రాత్మకం

### ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జగనన్న ప్రభుత్వానికి ప్రజలు అందిస్తున్న మద్దతు చారిత్రాత్మకం అని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. శనివారం స్థానిక పాత బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మా నమ్మకం నువ్వే జగన్ బహిరంగ సభ విజయవంతమైంది ఈ సందర్భంగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు, నియోజకవర్గ పరిశీలకులు శోభ హైమావతి మాట్లాడుతూ ఏప్రిల్ 7 వ తేదీన వైఎస్సార్ సీపీ రాష్ట్రవ్యాప్తంగా "జగనన్నే మా భవిష్యత్తు" పేరుతో మెగా పీపుల్స్ సర్వేను ప్రారంభించి నేడు చివరి రోజుకు చేరుకున్న సుఖసం సందర్భంగా పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో వైసీపీ శ్రేణుల నడుమ భారీ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైసీపీ శ్రేణులు అందరికీ కూడా పాదాభివందనం తెలియజేయడం జరుగుతుందన్నారు. గతంలో చెప్పినట్లుగా ఈ రోజు జగనన్నే మా భవిష్యత్తు మెగా సర్వే తుది ఫలితాలను మీ ముందు ప్రకటిస్తున్నామనిసర్వే ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు ఈ కార్యక్రమంలో 1.45 కోట్ల కుటుంబాలు పాల్గొన్నాయనిజగనన్న ప్రభుత్వానికి మద్దతుగా 1.1 కోట్లకు పైగా మిస్డ్ కాల్స్ ప్రకటించడానికి మేము గర్విస్తున్నామన్నారు.కుల, వర్గ, రాజకీయాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగాభారీ స్థాయిలో పాల్గొన్నందున సర్వేకు అపూర్వ స్పందన వచ్చిందినిష్పక్షంగా సాగిన ఈ సర్వేని నిర్వహించడం చారిత్రాత్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు వైస్ చైర్మన్ లు, జడ్పిటిసిలు ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు కౌన్సిలర్లు నాలుగు మండలాల సిజిఎస్ కన్వీనర్లు నియోజకవర్గం లోని వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలు జగన్ పాలనను స్వాగతిస్తున్నారు : డిప్యూటీ సిఎం రాజన్నదొర

విశాలాంధ్ర - సాలూరు రూరల్ : ప్రతిపక్షానికి చెందిన కార్యకర్తలు కూడ మా నమ్మకం నువ్వే జగన్ అంటూ పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారని ఉపముఖ్యమంత్రి పీడిక.రాజన్న దొర అన్నారు.శనివారం పట్టణం లో ఉన్న క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నందు జగనన్నే మా భవిష్యత్తు అను కార్యక్రమం పూర్తయిన సందర్భంగా పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 7 వ తేదీ నుండి నేటి వరకు మెగాపీపుల్ సర్వే నిర్వహించామన్నారు.ఈ సర్వేలే రాష్ట్ర వ్యాప్తంగా 1.45 కోట్ల కుటుంబాలను కలసి జగనన్న పరిపాలన పట్ల ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నామన్నారు.1.10 కోట్ల మంది మిస్డ్ కాల్స్ ఇచ్చి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధి విధానాలకు మద్దతుగా నిలిచారన్నారు. అధిక మొత్తంలో ప్రజలు తమ విశ్వాసాన్ని జగన్మోహన్ రెడ్డి పై ఉంచారన్నారు.అంతటి ప్రజాభిమానం పొందగలగడానికి ప్రధాన కారణం అర్హత ప్రామాణికంగా, అవినీతి రహితంగా, పారదర్శకంగా పథకాలు అందజేయడమే అంటూ ఆయన చెప్పారు. తెదేపా హయాంలో జన్మభూమి కమిటీల వారు సిఫారసు చేసిన వారికే పథకాలు అందేవన్నారు. నేడు అర్హత ఉన్న ప్రతీఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.సాలూరు నియోజకవర్గం లో 81829 కుటుంబాలు ఉండగా 69593 కుటుంబాలను కలిసి జగన్మోహన్ రెడ్డి పరిపాలన పై ప్రజల విశ్వాసాన్ని తెలుసు కునేందుకు సర్వే చేసామన్నారు. 85.05% మంది జగన్ పాలన పట్ల పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేసి వైకాపా విధానాలకు మద్దతు పలికారన్నారు. 49196 కుటుంబాల నుంచి మిస్డ్ కాల్ లు లభించాయన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల మంది జగనన్న సైనికులతో జరిపిన ఈ సర్వే ఒక చరిత్ర అని చెప్పారు. పార్టీల కతీతంగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన పట్ల,నూతన సంస్కరణలపట్ల ప్రజలంతా పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.టౌమ్స్ నౌ సర్వే వారు జరిపిన సర్వే లో వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో 25 ఎంపి స్థానాలకు గాను 25 ఎంపి స్థానాలను వైకాపా గెలుస్తుందని ప్రకటించారన్నారు.ఆత్మ సాక్షి,రైజ్,ప్రశాంత్ కిషోర్ టీం జరిపిన సర్వేలలో సాలూరు నియోజకవర్గం లో ప్రజలు వైకాపా కే పట్టం కట్టారని సర్వే లో తెలియజేయడం ఆనందం కలిగిస్తుందన్నారు.పై సర్వేల ఫలితం నియోజకవర్గం లో కార్యకర్తల పనితీరుకి నిదర్శనమన్నారు. అనంతరం నియోజక వర్గం నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలతో కలసి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొర్రజన్ని. సింహాచలం, మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల. ఈశ్వరమ్మ, వైస్ చైర్‌పర్సన్ జరజాపు. దీప్తి, వైస్ చైర్మన్ అప్పలనాయుడు, సాలూరు మండల వైస్ ఎంపిపి రెడ్డి.సురేష్, ఎఎంసి చైర్‌పర్సన్ దండి.అనంతకుమారి,పట్టణ సచివాలయాల కన్వీనర్ గిరి రఘు,సాలూరు, పాచిపెంట మండలలా సచివాలయ కన్వీనర్‌లు కళ్లేపల్లి, త్రినాధరావు, తట్టికాయల గౌరీశ్వరరావు, కౌన్సిలర్‌లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోట చారిత్రాత్మక శోభగులు కాపాడుకుందాం

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం కు ప్రత్యేక గుర్తింపు నిచ్చి న వైరిచర్ల కోట శొభగులను భావితరాలకు అందించేందుకు అంతా ఉద్యమం చేసేందుకు సమాయత్తం కావాలని మేజర్ పంచాయతీ ప్రజలు పిలుపు ఇచ్చారు. పురాతన కట్టడాలు ను కూల్చి వేసి నూతన నిర్మాణం చేపడుతున్న మాజీ ఎంపీ ప్రదీప్ కుమార్ దేవ్ తక్షణమే నిర్మాణం నిలుపుదల చేయాలని కోరుతూ పంచాయతీ ఈఓ ,పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ సుమారు 150సంవత్సరాల చరిత్ర కలిగిన కురుపాం కోట కేంద్ర మాజీ మంత్రి కిషోర్ దేవ్ నివాసం ఓ గొప్ప సందర్శనీయ స్థలం ,గ్రామ దేవత పైడిమారమ్మ ,వైరిచర్ల ఇలవేల్పు ఖడ్గదుర్గ నవరాత్రి వేడుకలు ప్రతీ ఏట ఘనంగా నిర్వహిస్తారు. కురుపాం పరిశర ప్రాంతాల్లో గొప్ప సందర్శనీయ ప్రదేశం "కురుపాం కోట".ఇటీవల కిషోర్ దేవ్ చిన్నాన్న కుమారుడు ప్రదీప్ దేవ్ కోట రూపు రేఖలను ధ్వంసం చేసి ఆధునిక కట్టడాలు చేపట్టేందుకు సన్నద్ధం అయ్యారు. దీనిని వ్యతిరేకిస్తూ కిషోర్ దేవ్ హైకోర్టులో నిర్మాణం నిలుపుదల చేయాలని కేసు వేశారు. తాత్కాలికంగా నిలుపుదల చేయాలని కోర్ట్ స్టే ఇచ్చింది. దానిని అమలు చేయాలని కిషోర్ దేవ్ పంచాయతీ పరిపాలనా అదికారిని కోరారు.. పంచాయతీ నోటీసులు విడుదల చేసింది... హైకోర్టు స్టే ఆర్డర్ ,పంచాయతీ నోటీసులు బేఖాతరు చేస్తూ నిర్మణాలు కొనసాగిస్తున్నారు. ఈ నిర్లక్ష్యం వలన భవిష్యత్ తరాలకు కోట పురాతన నిర్మాణం కనుమరుగు కానుందని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే ప్రదీప్ దేవ్ చేపడుతున్న నిర్మణాలు నిలుపుదల చేయాలని కురుపాం ,శివన్నపేట గ్రామస్తులు స్థానిక పంచాయతీ ఈఓ చంద్రశేఖర్ ,పోలీసు స్టేషన్ లో కోర్టు స్టే ఆర్డర్ జతపరచి పిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కె.రామరాజు ,మాజీ ఉపసర్పంచ్ గౌరీశంకర్ ,మాజీ జడ్పీటీసీ కెవి కొండయ్య ,టి.రామారావు ,డి.జాన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జిల్లాలోని ఐ.టి.డి.ఎ.పార్వతీ పురం పరిధిలో గల ఐ..సి.డి.ఎస్. ప్రాజెక్టుల నందు ఏర్పడిన 2 అంగన్వాడీ కార్యకర్తలు, 23 అంగన్వాడీ సహాయ కురాలు మరియు 5 మినీ అంగన్వాడీ కార్యకర్తలు పోస్టుల ఖాళీలను భర్తీ చేయుటకు ధరఖాస్తులు కోరడమైనదని జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి కె.విజయగౌరి తెలిపారు. అర్హులైన వివాహిత మహిళా అభ్యర్థినులు దరఖాస్తులను మే 1వ తేదీ నుండి ఎనిమిదవ తేదీ సాయంకాలం 5 గంటలలోపు సంబంధిత ఐ.సి.డి.ఎస్. ప్రోజెక్ట్ కార్యాలయమునకు అందజేయ వలసినదిగా తెలియజేసారు. ఇంటర్వ్యూ తేదీ మరియు స్థలము తరువాత తెలియజేయబడునని, భర్తీ నియమ నిబంధనల ప్రకారం వచ్చిన ధరఖాస్తు దారులు మాత్రమే ఇంటర్వ్యూ నకు పిలవబడునని తెలిపారు. కొమరాడ ప్రోజెక్టు పరిధిలో 1 అంగన్వాడీ కార్యకర్త, 3 అంగన్వాడీ సహాయకురాలు మరియు 1 మినీ అంగన్వాడీ కార్యకర్త, పార్వతీ పురం ప్రోజెక్టు పరిధిలో 4 అంగన్వాడీ సహాయకురాలు మరియు 1 మినీ అంగన్వాడీ కార్యకర్తలు, పాచిపెంట ప్రోజెక్టు పరిధిలో 7 అంగన్వాడీ సహాయ కురాలు మరియు 3 మినీ అంగన్వాడీ కార్యకర్తలు, కురుపాం ప్రోజెక్టు పరిధిలో 1 అంగన్వాడీ కార్యకర్త, 9 అంగన్వాడీ సహాయకురాలు పోస్టులను భర్తీ చేయుటకు పదవతరగతి పాసయిన 21-35 సంవత్సరాల వయస్సు గల స్థానిక నివాసం కలిగిన వివాహిత మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానించడమైనదని తెలియజేసారు. అభ్యర్థులు ధరఖాస్తు ఫారాలను సంభంధిత ప్రాజక్టు కార్యాలయము నందు అనగా సంబంధిత ఐ.సి.డి.ఎస్. కార్యాలయములో తీసుకొని, పూర్తి చేసిన ధరఖాస్తులను అక్కడ అందజేసి రశీదును పొందవలసినదిగా తెలియజేసారు.

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మహాసభను జయప్రదం చేయండి

### జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ప్రధమ మహాసభ మే 8, 9 తేదీలలో పార్వతీపురం లయన్స్ కళ్యాణ మండపంలో జరుగు తుందని ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి సుమారు 500 మంది రైతులు హాజరవు తున్నారని జిల్లా కార్యదర్శి బుడితి అప్పల నాయుడు తెలిపారు. ఈ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా జిల్లా రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. ముందు రోజు అనగా 8వ తేదీ స్థానిక మార్కెట్ యార్డ్ నుండి పాత బస్టాండ్ నాలుగు రోడ్లు కూడలి గుండా మెయిన్ రోడ్డులోని లయన్స్ కళ్యాణమండపం వరకు ర్యాలీ జరుగుతుందని తదనంతరం సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్, రైతు నేతలు డా. ద్వారపురెడ్డి రామ్మోహన్ రావు, రైతు ప్రముఖులు హాజరవుతారని, 9వ తేదీన వ్యవసాయ శాఖ నిపుణులతో ఆర్బికే కేంద్రాల పని విధానంపై రైతులకు అవగాహన, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులపై రైతులకు చైతన్యం కలిగించుట, సమాజ చైతన్య దీపికలైన కవులు రచయితలతో కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. కావున జిల్లా రైతు, రైతు శ్రేయోభిలాషులు ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు పాలవలస రామనాయుడు, వెలమల సత్యనారాయణ, ఈవి నాయుడు, ఎలిశెట్టి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని కాశాపేట గ్రామంలోని జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలను జిల్లా ఇంఛార్జి జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ శని వారం తనిఖీచేశారు.గృహ నిర్మాణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయన తనిఖీలు నిర్వహించి ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేయాలని అన్నారు. ప్రభుత్వం అధిక ప్రాదాన్యత ఇస్తూ పేదలు అందరికీ ఇళ్లు ఉండాలనే ధ్యేయంతో పనిచేస్తుందని అన్నారు. ప్రస్తుతం నిర్మాణాలకు అనుగుణమైన కాలమని ఇప్పుడే త్వరగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. లబ్ధిదారులను సమాయత్తం చేయాలని ఆయన సూచించారు. అనంతరం పాపమ్మవలస, నీలకంఠాపురంలో రీ సర్వే పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సర్వే పూర్తయిన గ్రామాల్లో సర్వే రాళ్ళు వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రీ సర్వే చేస్తున్న గ్రామాల్లో పనులు వేగవంతం చేస్తూ సర్వే రాళ్ళు పాతడంలో చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్వీ రమణ, ఎంపిడిఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, హౌసింగ్ ఏఈ జానకీరాం, ఆయా పంచాయతీల కార్యదర్శులు, విఆర్ఓలు, సచివాలయం సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## డిప్యూటీ డిఈఓ ఆకస్మిక పర్యటన



విశాలాంధ్ర - సాలూరు రూరల్ : మండలంలోని మామిడిపల్లి జిల్లాపరిషత్ పాఠశాలను, కురుకుట్టిలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను పార్వతీపురం మన్యం జిల్లా డిప్యూటీ డిఇఓ బ్రహ్మాజీరావు, సాలూరు మండల విద్యాశాఖ అధికారి రాజకుమార్ తో కలిసి శనివారం సంద ర్శించారు. ముందుగా మామిడి పల్లి జడ్పీ హైస్కూల్ కు చేరుకున్న డిప్యూటీ డీఈవో విద్యార్థుల తల్లిదండ్రుల తో సమావేశం నిర్వహించారు.విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.పేరెంట్స్ మీటింగ్ లో మాట్లాడుతూ కొద్దిరోజులు కిందట పాఠశాలలో సామాగ్రిని ధ్వంసం చేసిన ఘటన దురదృష్టకరమని, ఇలాంటి ఘటనలు జరగకుండా తల్లిదండ్రులు తమ వంతు సహాయ సహకారాలు అందివ్వాలని కోరారు. అనంతరం కురుకుట్టి గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొనడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాగిజావ పంపిణీ కార్యక్రమానికి గాను అవసరమైన స్టీల్ గ్లాసులను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం వి లవ్ రీడింగ్, వేసవి సెలవులలో ఉపాధ్యాయులు చేపట్టనున్న కార్యక్రమాల గురించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. వారికి తగిన సూచనలు సలహాలు అందించారు.

# రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతకు 1.10 కోట్ల కుటుంబాల మద్దతే నిదర్శనం

**- జగన్ మీద ప్రజలకు సంపూర్ణ విశ్వాసం**
**- అశోక్ చేసిన అభివృద్ధి ఏమిటో ఒకే వేదిక మీద తేల్చుకుందాం**
**- ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి**

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రాష్ట్రంలో 1.45 కోట్ల ఇళ్లు ఉంటే.. 1.10 కోట్ల కుటుంబాల వారు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పట్ల తమ సంతృప్తి వ్యక్తం చేస్తూ 82960 82960 నంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చారని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. "జగనన్నే మా భవిష్యత్తు- మా నమ్మకం నువ్వే జగన్" కార్యక్రమం పేరిట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పాలనపై ఆరా తీశారని చెప్పారు. ఒక విధంగా చెప్పాలంటే దేశంలోనే ఇది అతి పెద్ద పబ్లిక్ సర్వేగా అభివర్ణించారు. శనివారం విజయనగరంలోని తన నివాసం వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగేళ్ల పరిపాలన పూర్తయిన తర్వాత ఇంత ధైర్యంగా గతంలో ఏ ప్రభుత్వమూ ప్రజల వద్దకు వెళ్లలేదని గుర్తు చేశారు. ఒక్క జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంతోనే ఇది సాధ్యమైందన్నారు. ఈ ప్రభుత్వంలో ఇతర రాజకీయ పార్టీల వారు సైతం సంక్షేమ పథకాల లబ్ధి పొందారని.. అమ్మఒడి, ఆసరా, చేయూత వంటి పథకాలు అందడంతో ఆ కుటుంబంలోని మహిళలు సంతోషంతో, స్వచ్ఛందంగా 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లను తమ ఇళ్లకు అతికించేందుకు అంగీకరించడం గమనార్హమన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లిన సమయంలో ఈ ప్రభుత్వంపై సంతృప్తిగా ఉన్నారా, లేదా అని అభిప్రాయాలు తెలుసుకున్నామని.. వారికి మంచి జరిగిందని చెప్పడానికి ఈ ప్రజా మద్దతు పుస్తకాలే సాక్ష్యమన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ప్రస్తుతం పైసా కూడా అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాకు నగదు జమ అవుతుండడం పట్ల అధిక శాతం మంది హర్షం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. తమ మద్దతు జగన్ మోహన్ రెడ్డికే అంటున్నారని.. అందువల్లే నేడు సామాన్య కార్యకర్త సైతం ధైర్యంగా ఉన్నారని తెలిపారు.

**అవినీతి కోరుకునే వారికే అసంతృప్తి**

ఈ ప్రభుత్వంలో ఎవరైనా అసంతృప్తిగా ఉన్నారంటే.. అది కేవలం అవినీతి, లంచ గొండితనం కోరుకున్న వారేనని కోలగట్ల అన్నారు. ప్రజా సంక్షేమానికి వైఎస్సార్ సీపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఈ సర్వే ప్రభుత్వ నిబద్ధతకు, జగన్ మీద ఉన్న విశ్వాసానికి నిదర్శనం అన్నారు. విజయనగరం నియోజకవర్గంలో 91,857 ఇళ్లకు గానూ 92.59 కుటుంబాలను నేరుగా కలిశామన్నారు. 72,956 కుటుంబాల నుంచి ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ మిస్డ్ కాల్ వచ్చాయన్నారు. ఏడాదిగా గడపగడపకూ మన ప్రభుత్వం పేరిట ప్రజల మధ్యే తిరుగుతున్నామని చెప్పారు. ఈ సమయంలో వస్తున్న ఫిర్యాదులను, గుర్తించిన సమస్యలను అప్పటికప్పుడు అధికారులతో చెప్పి పరిష్కారం అయ్యేలా చేస్తున్నామని వివరించారు. వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, సుందరీకరణ చేశామని.. గతంలో ఇక్కడ ఏ ఎమ్మెల్యే కూడా చేయని అభివృద్ధి తాము చేసి చూపించామని తెలిపారు.

**అశోక్ సిగ్గుపడాలి..**

తెలుగుదేశం పార్టీ నాయకులు అశోక్ గజపతి రాజు సెల్ఫీ చాలెంజ్ లకు తాను స్పందించాల్సిన అవసరం లేదని కోలగట్ల అన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఇస్తున్న సెల్ఫీ చాలెంజ్ లకు ఆయన సమాధానం ఇచ్చుకుంటే చాలన్నారు. కొన్ని రాష్ట్రాలను కలుపుకొంటూ, నేషనల్ హైవే ను కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తోందని, అది ఆయన ఘనతగా చెప్పుకోవడానికి అశోక్ సిగ్గుపడాలన్నారు. నంబర్ 2 స్థాయిలో ఉండి.. కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా పనిచేసిన ఆయన విజయనగరానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇద్దరమూ ఒకే వేదిక మీదకు వద్దామని.. ఎవరు అభివృద్ధి చేశారో ప్రజలకు వివరించి, ఓటు అడుగుదామని.. అందుకు అశోక్ సిద్ధమేనా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, జేసిఎస్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో సాలూరు విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - సాలూరు రూరల్ : జెఈఈ మెయిన్స్ ఫలితాలను జాతీయ పరీక్షల సంస్థ శనివారం ఉదయం విడుదల చేసింది. ఈ ఫలితాలలో సాలూరు పట్టణానికి చెందిన వుప్పల.వెంకట విష్ణువర్ధన్ రాజు విశేష ప్రతిభ కనబరిచి 99.91% ఎన్‌టిఏ స్కోర్‌తో ఉత్తీర్ణత సాధించారు. పట్టణానికి చెందిన బియ్యం వ్యాపారి వుప్పల తాతాజీ కుమారుడైన విష్ణువర్ధన్ రాజు జెఈఈ మెయిన్స్ ఫలితాలలో ఓపెన్ కేటగిరిలో ఆల్ ఇండియా స్థాయి లో 1128 ర్యాంక్ రాగా, ఈడబ్యూసి కేటగిరిలో 113వ ర్యాంక్ సాధించినట్లు తల్లితండ్రులు తెలిపారు. 10వ తరగతి స్థానిక లైన్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో చదువుతూ 8.5 జిపిఎతో ఉత్తీర్ణత. అనంతరం విశాఖపట్నం శ్రీ విశ్వ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించగా ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో 912 మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు తండ్రి తాతాజీ తెలిపారు. ఉత్తమ ఫలితాన్ని సాధించిన విష్ణువర్ధన్ రాజుకు కుటుబసభ్యులు, కళాశాల యాజమాన్యం, బంధువులు అభినందనలు తెలియజేశారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - గజపతినగరం : జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని గజపతి నగరం కోర్టు న్యాయమూర్తి బి.కనకలక్ష్మి అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో పోలీసులు న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు కక్షి దారులలో అవగాహన పెంచి ఎక్కువ కేసులు రాజీ జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులు పోలీసులు పాల్గొన్నారు.

## ఎంపీపీ స్కూలులో సరస్వతిదేవి విగ్రహావిష్కరణ

**సమకూర్చిన ఎన్ఎన్ఆర్ గ్రూపు అధినేత నంబూరి**

విశాలాంధ్ర - వేపాడ : కొంత మంది డబ్బు సంపాదిస్తారు. కానీ ఉదారంగా సేవలందించరు. మరి కొంత మంది వ్యక్తులు తమ సంపాదనలో ఎంతో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగిస్తారు. అదే కోవకు చెందుతారు ఎన్ ఎన్ ఆర్ గ్రూపు అధినేత నంబూరి రవికుమార్. ఎటు వంటి స్వలాభేపేక్ష లేకుండా ఇప్పటికే అనేకగ్రామాల్లో ప్రజోపయోగ పనులు చేపట్టిన నంబూరి రవికుమార్ తాజాగా శృంగవరపుకోట నియోజకవర్గంలో ఎల్ కోట మండలంలోని సీతారాంపురం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యార్థులందరికి స్ఫూర్తి నిచ్చే విద్యా దేవత సరస్వతిదేవి విగ్రహం ఏర్పాటు చేయడమే కాకుండా శనివారం ఆయన తల్లిగారైన నంబూరి జయలక్ష్మి చేతుల మీదుగా ఆవిష్కరంపజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు తూర్పాటి సోంబాబు, గొర్లె శ్రీరాములు, అర్జీపేట కిట్టప్ప, జనపరెడ్డి హరిబాబు, పల్లి హరీష్, ఉద్దగిరి నానాజీ, పాఠశాల హెచ్ ఎం గణేష్ తదితరులు పాల్గొని విగ్రహదాత నంబూరి రవికుమార్ కుటుంబీకులను అభినందించారు.

## 21వ డివిజన్‌లో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని 21వ డివిజన్ మేకల కమేళా నుండి జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. ఆయన రాకను పురస్కరించుకుని స్థానిక నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల వివరాలతో కూడిన బుక్లెట్లను అందజేశారు. ఈ పర్యటనలో స్థానిక సమస్యలను డిప్యూటీ స్పీకర్ దృష్టికి కొందరు తీసుకువచ్చారు. చెట్లు బాగా పెరిగి విద్యుత్ వైర్లపై వేలాడుతుండడం భయం కలిగిస్తుందని చెప్పగా వెంటనే అక్కడున్న అధికారులను అప్రమత్తం చేస్తూ చెట్టు కొమ్మలను తొలగించాలని ఆయన ఆదేశించారు. అలాగే ఇల్లు మంజూరు కాలేదని ఓ వృద్ధురాలు అభ్యర్థించగా అవసరమైన ఏర్పాట్లను తక్షణమే చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఓ దివ్యాంగురాలుకు సదరన్ సర్టిఫికెట్ మరియు అవసరమైన పరికరాలను వచ్చేలా ఏర్పాట్లు చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ కనకల నాగవల్లి, 20 వ డివిజన్ కార్పొరేటర్ కంటుభుక్త తవిటి రాజు మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలను నేరుగా కలుసుకొని వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలను తెలుసు కునే అవకాశం ఉందన్నారు. దీంతో లబ్ధిని పొందుతున్న ప్రతి ఒక్కరూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. నీతివంతమైన, సంక్షేమ మయమైన పాలనను ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు. ఇదే పరిస్థితుల్లో స్థానికంగా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చూపుతున్న కృషి అభినందనీయమన్నారు. మధ్యవర్తులు, దళారులు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే సంక్షేమ పథకాలు నిధులు మంజూరు కావడంతో పారదర్శక పాలనకు నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి దేవి, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ ఆవనాపు లక్ష్మణరావు, డివిజన్ ఇంచార్జ్ కనకల గిరి, జోనలించార్జ్ కాళ్ళ సూరిబాబు పాల్గొన్నారు.

## బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది

**ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత పావని**

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : దేశ రాజధానిలో లైంగిక వేధింపులకు గురైన రెజ్లింగ్ క్రీడాకారులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని ఎన్ఎఫ్ఐడబ్ల్యు, ఏఐఎస్ఎఫ్ ,ఏఐవైఎఫ్ నాయకులు తెలిపారు. దీనికి నిరసనగా విజయనగరం అంబేద్కర్ విగ్రహం వద్ద ముందుగా విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి పావని మాట్లాడుతూ దేశ కీర్తిని ప్రపంచ నలుమూలల చాటి చెప్పినటువంటి క్రీడాకారినిలను బిజెపి ఎంపీ లైంగిక వేధింపులకు గురిచేయడం ఈ దేశంలో మహిళలు అందరినీ అవమానపరచడమే అని ఇప్పటికే ఎన్నో సమస్యలు ఎదుర్కొని క్రీడలలో రాణిస్తున్న వారిని గుర్తించకపోగా ఇలా వేధింపులు గురిచేయడం ఎంతవరకు సమన్వయమని దేశంలో ఉన్న మేధావి వర్గం అంతా ప్రశ్నిస్తున్న క్రీడాకారులకు మద్దతుగా నిలుస్తున్న ఇంతవరకు కూడా బిజెపి ఎంపీ పైన ప్రధానమంత్రి మోడీ గాని క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ గాని మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు కావున వెంటనే బిజెపి ఎంపీ పైన చర్యలు తీసుకుని క్రీడాకారులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షులు బాయి రమణమ్మ జిల్లా ఉపాధ్యక్షులు యు. జయలక్ష్మి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ సునీల్ ఎన్ నాగభూషణం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి వాసు, గౌరీ శంకర్,శివ, సుధాకర్, జయంత్ నరసాయమ్మ, భార్గవి, కుసుమ, పార్వతి పాల్గొన్నారు.

## విద్యార్థులపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

విశాలాంధ్ర - వంగర : వేసవి సెలవుల్లో విద్యార్థులపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని ప్రధానోపాధ్యాయులు, ఎం రవణమ్మ, సురేష్ కుమార్ తెలిపారు. స్థానిక మండల కేంద్రంలో వంగర, శివ్వా%శీ% పాఠశాలల్లో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో శనివారం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఇంటి వద్ద చేయవలసిన హెూంవర్క కు సంబంధించి సూచనలు ఇచ్చారు. అదేవిధంగా ఈ ఏడాదిలో విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలలో సాధించిన మార్కులు, క్రమశిక్షణ ఎలా ఉన్నది అనేదానిపై ప్రోగ్రెస్ కార్డులను విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు అందజేశారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు సమావేశంలో ప్రగతి పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - భోగాపురం : ప్రధానోపాధ్యాయురాలు గుడివాడ శ్రీదేవి ఆధ్వర్యంలో ముక్కాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లి దండ్రుల సమావేశం ఏర్పాటు చేసారు ఈ విద్యా సంవత్సరంలో ఫార్మేటివ్, సమ్మె టు పరీక్షలలో విద్యార్థులు ప్రగతి పత్రాలను తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతూ ఉయ్ లవ్ రీడింగ్, సమ్మర్ యాక్టివిటీస్, కెరియర్ గైడెన్స్ పై విద్యార్థులు శ్రద్ధ చూపేటట్లు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆమె కోరారు. ఉయ్ లవ్ రీడింగ్ లో భాగంగా వేసవిలో విద్యార్థులను గ్రూపులుగా విభజించి పాఠశాలలోని గ్రంధాలయ పుస్తకాలను చదివేటట్లు చూడాలని. గంధాలయ పుస్తకాలను విద్యార్థులు ఒకరి తర్వాత ఒకరు మార్చుకునేటట్లు ఉపాధ్యాయులు సూచించాలన్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థులు ట్యాబ్ లోని పాఠాలను చదువుతూ, వీడియోలు ద్వారా సృజనాత్మకతను పెంపొందించుకోవాలని కోరారు. 3,4,5 తరగతి విద్యార్థులు టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ మెటీరియల్ అయినా చార్ట్స్, అక్షరమాల, గుణింతాలు, చతుర్విధ ప్రక్రియలు పై పట్టు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బడి నరసమ్మ, హెచ్. ఎం. గుడివాడ శ్రీదేవి, ఉపాధ్యాయులు పడాలచంద్రశేఖర్, కె.లక్ష్మణరావు, ఎస్.భవాని, ఎల్ పార్వతి దేవి, ఈ అనసూయ, ఆర్ శ్రీనివాసరావు, పి సూర్య కాంతం, ఎం.గణపతి బాలిపల్లి రఘు, సిఆర్పి మాత. శేషబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేసవిలో విధ్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

విశాలాంధ్ర - సీతానగరం : వేసవి సెలవుల్లో విధ్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని క్రమశిక్షణగా ఉంచి ఆరోగ్యంపై దృష్టి సారించాలని మండల విద్యాశ్శాఖా ధికారి జిసూరిదేముడు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కోట సీతారామపురం ప్రాథమికోన్నత పాటశాలలో హెచ్ఎం చుక్క శ్రీదేవి అధ్యక్షతన జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ అదేశాలు మేరకు ముగింపు రోజున అన్ని పాటశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి ప్రోగ్రెస్ కార్డులు అందజేసి వారికి వేసవిలో తీసుకోవాల్సిన అంశాలపై తెలియజేయడమే మీటింగ్ ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న ప్రభుత్వ పథకాలు అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా దీవేన , నాడు నేడు ద్వారా మౌలిక సదుపాయాలు కల్పన వంటి అంశాలను వివరించారు. ప్రైవేటుకు ధీటుగా విద్యను అందించాలని కోరారు. ఆమె చేతుల మీదుగా విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్టులు అందజేసారు. పూర్వ విద్యార్థులకు కూడా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎంఈఓ సూరిదేముడును హెచ్ఎం చుక్క శ్రీదేవి, పాటశాల కమిటీ సభ్యులు,ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పెద్దలు,విద్యార్థులు సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో చైర్ పర్సన్ నల్ల జగన్నాధం, గ్రామ సర్పంచ్ ఉడమల జయలక్ష్మీ, ఎంపీటీసీ యాళ్ళ ధనలక్ష్మి, ఉపాధ్యాయులు దాలయ్య, రాజశేఖరం తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా శనివారం సీతానగరం, గాదెలవలస, నిడగల్లు, బూర్జ, మరిపివలస, ఆర్ వెంకం పేట ఉన్నత పాఠశాలల్లో కూడా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించినట్లు ఆయా ఉన్నత పాఠశాలల హెచ్ ఎంలు ఇల్లా ప్రసన్న లక్ష్మి, మూడడ్ల శంకరరావు, ఎం. శివున్నాయుడు, మీసాల సన్యాసి రావు, వై.సుధాకర్, మత్స భాస్కరరావులు తెలిపారు. దీంతో పాటు మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో కూడా తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారి తెలిపారు.

## 'జగనన్నే మా భవిష్యత్'కు విశేష స్పందన

**ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి**

విశాలాంధ్ర - కురుపాం : రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణి అన్నారు. శనివారం సాయంత్రం ఆమె క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక కోటి నలభై ఐదు లక్షల మంది జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని తమ ఆమోదాన్ని తెలిపారని అన్నారు. తెలుగు దేశం పార్టి కంచు కోటలాగా ఉన్న గ్రామాల్లో సైతం పార్టీలు కు అతీతంగా అందుతున్న సంక్షేమ పథకాలు పొందుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఉత్సాహంగా ఉన్నారని అన్నారు. మేనిఫెస్టో గతంలో ఓ ప్రకటన గానే ఉండిపోయిందనీ...నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 95శాతం మేనిఫెస్టోలో అంశాలను , మరికొన్ని ఇతర అంశాలను నెరవేర్చిన ఘనత ఏకైక ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. ఎంపీపీ శెట్టి. పద్మావతి, జడ్పీటీసీ సుజాత, సర్పంచ్ సుజాత ఇతర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ రామచంద్ర స్వామి ఆలయానికి బంగార్రాజు విరాళం

విశాలాంధ్ర - భోగాపురం : శ్రీ రామచంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు ఒక లక్ష రూపాయలు విరాళం అందించారు. డెంకాడ మండలం మొదవలస పంచాయతీ గొండయ్యపాలెం గ్రామంలోని శ్రీ రామచంద్ర స్వామి ఆలయ నిర్మాణం కొరకు బంగార్రాజు పోలిపల్లి లో తన స్వగృహంలో 1,00,000 విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా నాగవంశం అధ్యక్షులు ముని, ఎర్నింటి శ్రీనివాసరావు, ఎర్రుభోతు శ్రీను, కాళ్ళ శంకర్, సాయి, మనోజ్, గంగ, భాను, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెర్లాంలో భూ సర్వే

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో శనివారం తహశీల్దార్ డీ.రాజేశ్వ రావు ఆధ్వర్యంలో తెర్లం మండలము లోని తెర్లాం గ్రామంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్షలో భాగంగా సర్వే ఆఫ్ ఇండియా వారి ద్వారా డ్రోన్ ఫ్లై చేయుట జరిగినది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ దీని ఆధారంగా ఓఆర్ఐ మేప్ రావడం జరుగుతుంది. అని పిదప రైతుల పొలాల్లోని హద్దులు మరియు అనుభవదారుని పేర్లు రాయుట జరుగుతుంది అని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అయిన వెంకట రమణ, సదరు గ్రామ పెద్దలు అయిన నర్సుపల్లి బాబ్జీ, నర్సుపల్లి వెంకటేష్, గ్రామ సర్పంచ్ రూప, స్థానిక ఎంపీటీసీ ఆనంద్, ఎక్స్ ఎమ్పీటీసీ, గ్రామ రెవెన్యూ అధికారి గోపాల్, శకుంతల, గ్రామ సర్వేయర్స్ మరియు సదరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కురుపాం చేరుకున్న ఏనుగులు... భయాందోళనలో ప్రజలు

విశాలాంధ్ర - కురుపాం : సుమారు ఎనిమిది ఏళ్లుగా కురుపాం నియోజక వర్గంలో మంద లాల్లో కలియ తిరుగుతూ ప్రజ లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తూ వందల ఎకరాల పంటలకు నష్టం కలిగించీ నేడు మూడో దఫా కురుపాం మేజర్ పంచాయతీలోని చెరువు కొమ్ము వలస కు చేరుకు న్నాయి. శివన్నపేట సోమసాగరం చెరువులో నీటమునిగీ పామాయిల్ తోటలో సేదతీరుతున్నాయి. ఏసమయంలో ఏం నష్టం కలిగించ నున్నాయో ననీ ప్రజలు బిక్కు బిక్కుమంటూ జీవిస్తున్నారు. అటవీశాఖ సిబ్బంది వాటిని పర్యవేక్షణ చేస్తున్నారు.

## ప్రశాంతంగా నవోదయ పరీక్షలు

**18 మంది గైర్హాజరు**

విశాలాంధ్ర - కురుపాం : మండల కేంద్రమైన కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఆదర్శ పాఠశాలలో శనివారం జరిగినటువంటి నవోదయ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈఓ ఎన్. సత్యనారాయణ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 116 మంది విద్యార్థులకు 109 మంది హాజరు కాగా 07 గురు పరీక్షకు హాజరు కాలేదని, ఆదర్శ పాఠశాలలో 192 మంది విద్యార్థులకు 181 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 11 మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారన్నారు.

## ప్రతిష్టాత్మక కన్యా స్తూపాన్ని ఆవిష్కరించిన కోలగట్ల వీరభద్ర స్వామి

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : నగరంలోని ఎస్.బి.ఐ. మెయిన్ బ్రాంచ్ సెంటర్లో ప్రతిష్టాత్మక కన్యా స్తూపాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆవిష్కరించారు. శ్రీ జైన్ శ్వేతాంబర్ మహిళా మండలి ఆధ్వర్యంలో కన్యా స్తూపాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దేశవ్యాప్త నినాదమైన బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో తొలిసారిగా కన్యా స్తూ పాన్ని నగరంలో ఏర్పాటు కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా శ్రీ జైన్ శ్వేతాంబర్ మహిళా మండలి అధ్యక్ష, కార్యదర్శులు రీటా అంచాలియా, కమలా హీరావత్ మీడియాతో మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన కన్యాస్తూపాన్ని నగరంలో ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా నెలకొల్పుతున్న ఈ స్థూపాల సారాంశం ఆడపిల్లలను రక్షించుకోవడం, చదివించుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు. భ్రూణ హత్యలు, ఆడ పిల్లలపై లైంగిక వేధింపులు పూర్తిగా నిర్మూలన అయ్యేంతవరకు కృషి జరగాలన్నారు. ఆడపిల్లలకు ధైర్యాన్ని, స్థైర్యాన్ని ఇచ్చే విధంగా కన్యాస్తూపాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి దేవి, స్థానిక కార్పొరేటర్ పిల్లా రాధా భవాని, జోనల్ ఇంచార్జ్ ముచ్చు శ్రీనివాసరావు,సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అంచాలయ,ఆర్కే జైన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల కల్పనతో పేదల జీవనోపాధి మెరుగు

**ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి**

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్సీ,ఎస్టీ కులాలకు చెందిన ప్రజలతో పాటుగా ప్రతి ఒక్కరూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి జాబు కార్డులను పొంది పనులు చేయడం ద్వారా జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలని శృంగవరపుకోట మేజర్ పంచాయతీ సర్పంచ్ జి. సంతోషికుమారి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఆమె శృంగవరపుకోట పట్టణం స్థానిక ఎస్సీ కాలనీలో శనివారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలతో కలసి ఉపాధి హామీ పనులపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు ఆమె ఉపాధి పిలుపు జీవనోపాధికి మలుపు అనే నినాదాలతో ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆమె భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన ప్రజలు విధిగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి జాబ్ కార్డులను పొంది, తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలని ఆమె ఆకాంక్షించారు. వేసవికాలం నేపథ్యంలో ఎండలు గరిష్ట స్థాయికి చేరుకున్నందున ప్రతి ఒక్క ఉపాధి హామీ కూలీలు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ అప్పారావు, టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ తదితర ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరీక్ష ఫీజు చెల్లింపునకు 3 వరకు గడువు



విశాలాంధ్ర - బెలగాం : ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలలో ఫెయిలైన విద్యార్థులు మే నెలలో జరగబోవు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరవ్వడానికి అవసరమైన పరీక్ష ఫీజును మే నెల మూడవ తేదీ లోపల కళాశాల ఆఫీసులో చెల్లించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజు తెలిపారు. మొదటి సంవత్సరంలో అన్ని పరీక్షలు పాసయిన విద్యార్థులు ఇంప్రూవ్మెంట్ కోసం కూడా ఫీజు చెల్లించడానికి వచ్చేనెల మూడవ తేదీ లోపల కళాశాల ఆఫీసులో ఫీజు చెల్లించాలన్నారు. అడ్వాన్స్ దు సప్లిమెంటరీ పరీక్షలు మే నెల 24వ తేదీ నుండి రెండు పూటలా నిర్వహించబడతాయని, మొదటి సం. విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, రెండవ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్న 2.30 నుండి 5.30 వరకు ఈ పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. ఇటీవల విడుదలైన ఫలితాలతో సంతృప్తి చెందని విద్యార్థినీ విద్యార్థులు రీకౌంటింగ్ కోసం లేదా రీవెరిఫికేషన్ తో పాటు స్కాన్డ్ కాపీ పొందాలంటే %https://bieap.apcfss.in%/ వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, రీ కౌంటింగ్ కు ఒక్కొక్క సబ్జెక్టుకు 260 రూపాయలు, స్కాన్డ్ కాపీ, రీవెరిఫికేషన్ కోసం ఒక్కొక్క సబ్జెక్టుకు రూ.1300లను ఆన్లైన్లో ఫీజు చెల్లించాలన్నారు. ఆన్లైన్లో రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ల కోసం దరఖాస్తు చేయడానికి చివరి తేదీ మే 6వ తేదీ అని తెలిపారు.

## 18న ఎస్.కోట నియోజకవర్గంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన

**మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వెల్లడి**



విశాలాంధ్ర - శృంగవరపుకోట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మే 18న ఎస్.కోట నియోజకవర్గంలో పర్యటించనున్నారని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వెల్లడించారు. శృంగవరపుకోట గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే లలితకుమారి విలేకరుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లా డుతూ 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్య క్రమములో నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారని, ఈ విషయాన్ని ఉత్తరాంధ్ర నియోజకవర్గ ఇంఛార్జ్ బుద్ధా వెంకన్న, విశాఖ టీడీపీ పార్లమెంట్ ఇంఛార్జ్ నిమ్మకాయల చినరాజప్ప సమాచారం ఇచ్చారని తెలిపారు. శృంగవరపుకోట నియోజక వర్గంలోని ఐదు మండలాల్లో వివిధ హెూదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు, అభిమానులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసే సమావేశంలో పాల్గొని ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, విశాఖ టీడీపీ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, నియోజకవర్గ ఐటీడీపీ కార్యదర్శి అనకాపల్లి చెల్లయ్య, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు వాకాడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), బీశెట్టి అరుణ, వార్డు మెంబర్ యలమంచిలి అక్కునాయుడు, సరిపల్లి రామకృష్ణ, గనివాడ బంగారు నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు పెదగాడ రాజు, వసంత సత్యారావు, మోపాడ చిన్ని కృష్ణ, ఎన్.టి.ఆర్, శిలపరశెట్టి శేఖర్, బాలి రామకృష్ణ, వసంత వెంకటరమణ, బుర్రు అప్పారావు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

**న్యాయమూర్తి సబ్బవరపు వాణి**

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మే 13వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని పోలీసు అధికారులు, న్యాయవాదులకు ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి పిలుపునిచ్చారు. ఎస్.కోట కోర్టులో న్యాయమూర్తి వాణి అధ్యక్షతన జాతీయ లోక్ అదాలత్ పై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్ లో రాజీ అవదగ్గ ఐపీసీ(క్రిమినల్), ఎస్టీసీ కేసులను అప్పటి కప్పుడు కాకుండా ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఎస్.కోట, జామి ఎస్.ఐలు తారకేశ్వర రావు, వీర బాబులకు ఆదేశించారు. ఇక సివిల్, చెక్ బౌన్స్, మనోవర్తి తదితర కేసులను ఎక్కువ సంఖ్యలో, కనీసం ఒక న్యాయవాది రెండు కేసులకు తగ్గకుండా రాజీ చేయాలని న్యాయవాదులకు న్యాయమూర్తి సూచించారు. ఇక పోలీసులు కోర్టులో దాఖలు చేస్తున్న క్రిమినల్ కేసుల్లో ఆనవాయితీగా దొర్లుతున్న చిన్నపాటి లోపాలను సరి చేసుకోవాలని, పోలీసు కేసుల్లో జారీ చేస్తున్న నాన్ బెయిలబుల్ వారెంట్లను జాప్యం లేకుండా నిందితులను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చాలని న్యాయమూర్తి వాణి పోలీసు అధికారులకు సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు మనోవర్తి, చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించేందుకు కక్షిదారులు ముందుకు రావాలని కోరారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కారం కావడం వల్ల కక్షిదారుల్లో ఇరువర్గాలు విజయం సాధించినట్లు అవుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఇచ్చిన తీర్పులకు అప్పీలు తీసుకునే అధికారం లేదని వివరించారు. ఇక కక్షిదారులు, అర్జీదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమీక్షలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.సింహాద్రినాయుడు, ఎస్.కోట బార్ అసోసియేషన్ కార్యదర్శి డబ్ల్యు.ఎన్. శర్మ, ఎస్.ఐలు తారకేశ్వరరావు, వీరబాబు, న్యాయవాదులు బి.త్రిమూర్తులు, మామిడి చంద్రశేఖర్, టీవీఆర్ మూర్తి, ఆర్.సత్యనారాయణ జి.చిట్టిబాబు, బీవీఎస్ రామారావు, బి.వెంకటరావు పాల్గొన్నారు.

# ఉపాధి, సౌకర్యాలు కల్పిస్తూ క్వారీలు నిర్వహించాలి

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని సోంపురం,పెద దుంగాడ గ్రామాల్లో రాతి క్వారీల నిర్వహణకు అర్జీ పెట్టుకున్న యజమానులు గ్రామస్తులకు ఉపాధితో పాటు సౌకర్యాలు కల్పించాలని ప్రజాభిప్రాయ సేకరణలో ఆయా గ్రామస్తులు అధికారులకు వెల్లడించారు. శనివారం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం విజయనగరం జిల్లా అధికారి సుదర్శన్ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజా వేదికలు మండలంలోని సోంపురం గ్రామ రెవెన్యూలో సర్వేనెంబర్ 7లో జి. సీతారాం 1540 హెక్టార్లలో సాలిన రోడ్డు మెటల్ అలాగే బిల్డింగ్ స్టోన్ 41.361 క్యూబిక్ మీటర్లు తవ్వకమునకు, అలాగే అదే రెవెన్యూలో సర్వే నెంబరు 7లో కొట్యాడ రమణమూర్తి 1.41 హెక్టార్లలో సాలీనా రోడ్డు మెటల్ అలాగే బిల్డింగ్ స్టోన్ 52.351 క్యూబిక్ మీటర్ల తవ్వకానికి, అలాగే పెద దుంగాడ రెవెన్యూలో సర్వేనెంబర్ 45లో దివ్య ఆంజనేయ రాతి క్రసర్ యజమాని 5.993 హెక్టార్లలో సాలిన రోడ్డు మెటల్ అలాగే బిల్డింగ్ స్టోన్ 76.969 క్యూబిక్ మీటర్లలో తవ్వకానికి దరఖాస్తులు చేసుకోగా క్వారీలు నిర్వహణకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్న ప్రజా వేదికలో బహిరంగంగా ముందుకు వచ్చి చెప్పాలని ఆయా గ్రామాల గ్రామస్తులను అడుగగా రాతి క్వారీలు నిర్వహించడం వలన ఎటువంటి అభ్యంతరాలు లేవని క్వారీలు నిర్వహించేటప్పుడు రిగ్ బ్లాస్టింగ్లు చేయకుండా కాలుష్యం వెదజల్లకుండా తగు జాగ్రత్తలు పాటించాలని అలాగే రాతి క్రషర్, యజమానులు స్థానికులకు ఉపాధి కల్పిస్తూ గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించేలా కృషి చేయాలని యజమానులను కోరారు. ఇందుకు క్వారీలు నిర్వహించే యజమానులు ప్రజలకు ఇబ్బంది కలిగే పనులు చేయకుండా ఉపాధి కల్పిస్తూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అంగీకారం తెలపడంతో గ్రామ సభకు వచ్చిన గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సోంపురం, అరిగిపాలేం ఎంపీటీసీలు ఆకుల సత్యనారాయణ, తొండవరపు వెంకటరమణ, బుద్ధ అప్పలనాయుడు, వీలుపర్తి గ్రామస్తులు సేనాపతి అప్పారావు, గోకాడ సత్యనాయుడు, గోకాడ నాగభూషణం గోకాడ అచ్చం నాయుడు, కొప్పల అప్పారావు ఉగ్గిన ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే పలు ఎన్జీవో సంఘాల ప్రతినిధులు హాజరై అటు యజమానుల అభ్యర్థన గ్రామస్తుల విన్నపాలను ఆలకించి క్వారీ నిర్వహణకు ఎటువంటి అభ్యంతరాలు తెలపనందున అనుమతులు మంజూరు చేయాలని సిఫార్సు లేఖలను అందించారు.

## వేపాడలో హౌసింగ్ డే

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రం వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల జగనన్న కాలనీలో శనివారం హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ విస్తరణ అధికారి మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కల సాకారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని అందులో భాగంగా ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలని సదుద్దేశంతో ఈ పథకం ప్రవేశపెట్టారని జాబితాలో ఉన్న ప్రతి లబ్ధిదారుడు తన సొంతఇంటి కల సాకారం చేసుకునేందుకు ముందుండి త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు కో ఆప్షన్ మెంబర్ నరసయ్య,గృహ నిర్మాణ శాఖ ఏఈ గంటా అప్పలనాయుడు, పంచాయతీరాజ్ ఏఈ మహమ్మద్ అలీ, వర్క్ ఇన్స్పెక్టర్లు సచివాలయ పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ విజయ్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా నారమ్మ తల్లి పండుగ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : శుక్రవారం శ్రీశ్రీశ్రీ నారమ్మ తల్లి బంగారం తల్లి పండుగ సందర్భంగా కుమ్మరవీధి దగ్గర నుంచి పెద్దపల్లి వీధి వరకు ఊరేగింపు జరిగింది దున్న రాంబాబు ఆధ్వర్యంలో పండగ మహోత్సవం జరిగింది ఇందులో ఈ పండగ సందర్భంగా పాల్గొన్నవారు దున్న సూరిబాబు దున్న గిరిబాబు దున్న శ్రీనివాసరావు దున్న చెన్నారావు దున్న అనిల్ కుమార్ అనిల్ కుమార్ కన్ని రాజు కోయిల ఈశ్వరరావు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని ఒకరు మృతి

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని చినభోగిలగేట్ సమీపంలో రైలు ఢీకొనడంతో ఒకవ్యక్తి మృతి చెందాడు. రైల్వే కానిస్టేబుల్ ఈశ్వరరావు అందించిన వివరాలు ప్రకారం పార్వతీపురం మండలం లచ్చిరాజుపేట గ్రామానికి చెందిన శెట్టిశంకరరావు(43) మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతదేహం వద్ద లభించిన ఆధారాల ప్రకారం ఆయన వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని తెలిపారు. మృతుడు కర్రల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. సీతానగరం స్టేషన్ మాస్టర్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసునమోదుచేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బొబ్బిలి ప్రభుత్వ హాస్పిటల్ తరలించి పోస్టు మార్టంచేసి శవ పంచనామా నిర్వహించి మృత దేహాన్ని భార్య లక్ష్మి, కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు.

## ఆశ్రమ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

విశాలాంధ్ర - సీతంపేట : సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ధోనుభాయి బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కే సుబ్బారావు ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని భవిష్యత్తులో మంచి మంచి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు భరోసాగా ఉండాలని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని వాటిని విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు, విద్యార్థులు చదువుకునే విధంగా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని తెలియజేశారు.

## మాసాంతర నేర సమీక్ష సమావేశం నిర్వాహణ

విశాలాంధ్ర - పార్వతీపురం : మన్యం జిల్లా పోలీస్ అధికారులుతో మాసాంతర నేరసమీక్ష సమావేశం(క్రైమ్ మీటింగ్ ) ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శని వారం నిర్వహించారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో డిఎస్పీలు, సిఐలు ఎస్.ఐలతో నిర్వహించిన నేర సమీక్షా సమా వేశంలో ఆయన వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రత్యేక కార్యాచరణతో కేసుల దర్యాప్తును పూర్తి చేయాలని, దర్యాప్తులోఉన్న గ్రేవ్, ఎస్సీ ఎస్టీ,ఎన్డిపిఎస్, మహిళలపై నేరాలు తదితర కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. పోక్సో, మహిళలపై జరిగిననేరాలపై నిర్ణీత సమయంలో ఛార్జ్ షీట్ దాఖలుచేయాలని ఆదేశించారు. గంజాయి, నాటుసారా రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగుజాగ్రత్తలు తీసుకో వాలన్నారు. ఓపెన్ డ్రింకింగ్, డ్రింక్ డ్రైవ్ విధిగా అన్ని పోలీస్ స్టేషన్లో నిర్వహించాలని, కేసులు నమోదు చేయాలని తెలిపారు. ప్రమాదాలు చోటు చేసుకునే ప్రాంతాల్లో వాహన దారులను అప్రమత్తంచేస్తూ సైన్ బోర్డులు ఏర్పాటు చేయా లని ఆదేశించారు. ఈ నేర సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) డాక్టరుఓ. దిలీప్ కిరణ్ పార్వతీపురం ఎఎస్పి సునీల్ షరోన్, పాల కొండ డి.ఎస్పీ క్రిష్ణారావు, దిశా డిఎస్పీ ఎస్ఆర్. హర్షిత, ఎఆర్ డిఎస్పీ నాగేశ్వర రావు, ఎస్బి సిఐఎన్. శ్రీనివాస రావు, ఎపిపి కిమిడి చంద్రకుమార్, గొర్లి వెంకట రమణ, జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు, ఐరాడ్ టీం శ్రీధర్ పాల్గొన్నారు.

## వీధి కుక్కలు దాడిలో బాలుడుకి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - రేగిడి : విజయనగరం జిల్లా రేగిడి ఆమదాలవలన మండలం ఖండ్యాం గ్రామం లో శనివారం వీధి కుక్కల దాడుల్లో భవిరి.ధనుష్ నంధన్ బాలుడు తీవ్ర గాయాలు పాలయ్యాడు. వీరు బూర్జ మండలంలో నుండి ఖండ్యం లో జరుగుతున్న సంబరాల పండగకు విచ్చేసి ఇంటి బయట ఆడుకొని ఉండగా వీధి కుక్కలు దాడి చేసి ఇడ్చుకొని పోతుండగా ఆ బాబు తల్లి అపర్ణ కుక్కలుపై ప్రీతి దాడి చేసి తన కుమారుడు కుక్కల బారి నుండి కాపాడింది. వెను వెంటనే తేరుకొని 108 కు సమాసారం ఇవ్వగా రేగిడి 108 సిబ్బంది సంఘటనా స్థలానికి హుటహుటీన చేరుకొని ఈఎంటి మీసాల ఈశ్వరరావు ప్రధమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం పాలకొండ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణంలో రింగ్ రోడ్డు వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో ప్రాథమిక పాఠశాల స్థాయి నుండి ఉన్నత తరగతికి ఉత్తీర్ణులైన విద్యార్థులకు శనివారం గ్రాడ్యు యేషన్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంతీయ పరిరక్షణ అధికారి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశ నుండే నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఇటు తమ పాఠశా లకు, తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే విధంగా ఉత్తమ పౌరులుగా తయారవ్వాలన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ స్థాయిలో జరిగే ఇటువంటి కార్యక్రమాలు విద్యా పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని తలపించే విధంగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ జగదీష్ ప్రైమరీ ఇంచార్జ్ పావని, డీన్లు సాయి కిషోర్, సత్యనారాయణ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు

## పింఛనుదారులకు ఈకేవైసీ తప్పనిసరిలి

### జిల్లా ఖజానా, లెక్కల అధికాలి ఆర్.ఎ.ఎస్.కుమార్

విశాలాంధ్ర - విజయనగరం : ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ఫించనుదారులందరూ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా ఖజానా, లెక్కల అధికారి ఆర్.ఎ.ఎస్.కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంతవరకు లైఫ్ సర్టిఫికేట్లు సమర్పించని పింఛనుదారులు తక్షణమే సంబంధిత ఉప ఖజానా అధికారి వారికి సమర్పించాలన్నారు. హెర్బ్ యాప్ సహాయంతో గానీ, సంబంధిత ఉప ఖజానా కార్యాలయంలో నేరుగా సంప్రదించి గానీ వారి తాలూక సి.ఎఫ్.ఎం.ఎస్. ఐడీకి ఆధార్ అనుసంధానం అయిన మొబైల్ నెంబర్ సాయంతో ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. దీని ద్వారా పింఛనుకు సంబంధించిన అన్ని ప్రభుత్వ లావాదేవీలను సరిచూసేందుకు ఓటీపీ సాయంతో భద్రంగా లాగిన్ అయ్యేందుకు ఈకేవైసీ దోహదపడుతుందని ఆర్.ఎ.ఎస్. పేర్కొన్నారు.

## పెదతాడివాడలో గ్రామసభ

విశాలాంధ్ర - డెంకాడ : మండలంలోని పెదతాడివాడ గ్రామ పంచాయతీలో పంచాయతీ దినోత్సవం సందర్భంగా నిర్వహించవలసిన గ్రామసభ కార్యక్రమాన్ని శనివారం ప్రత్యేక అధికారి డిడి స్వరూప రాణి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో రోడ్లు కాలువలు కరెంటు తదితర అంశాలపై గ్రామసభలో లేవనెత్తిన అంశాలపై చర్చించారు అలాగే ప్రభుత్వభూములు గడ్డలు ఆక్రమణకు గురవు తున్నాయని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాలపై ఎమ్మార్వోతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని గ్రామసభకు తెలియజేశారు. గ్రామ కార్యదర్శి ఎంపిటిసి రమేష్ జగన్నాథం వివిధ శాఖల అధికారులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ముగింపుసభకు పెద్దఎత్తున తరలివెళ్ళిన మండల నేతలు, అభిమానులు

విశాలాంధ్ర - సీతానగరం : శనివారం పార్వతీపురంలో జరిగిన జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమం ముగింపు సభకు మండలం నుండి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు,నాయకులు,కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు పెద్దఎత్తున తరలి వెళ్ళినట్లు మండల వైఎస్ ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, ఎంపిపి బలగ రవనమ్మ,జెడ్పీటీసీ బాబ్జి, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పోల ఈశ్వరనారాయణ, మాజీ సిడిసి ఛైర్మన్ నడిమింటి రామకృష్ణ, మాజీ జెడ్పీటీసీలు అంబటి కృష్ణంనాయుడు, తెంటు వెంకటఅప్పలనాయుడు, మాజీ ఎంపీపీ కొట్నాన రత్నాకర్, మండల వైఎస్ఆర్సీపీ నేతలు ఆర్వీ పార్థసారథి, గాజాపు శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి సూర్యనారాయణ, బి సి కార్పొరేషన్ డైరెక్టర్ తిరుపతిరావు, తదితర మండల నాయకులు తెలిపారు. ప్రతీగ్రామం నుండి ఐదుఆటోలతో అభిమానులు పెద్దఎత్తున తరలి వెళ్ళారన్నారు. రాష్ట్రస్థాయిలో జగనన్నే మాభవిషత్, జగనన్నే మా నమ్మకం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంతో పార్వతీపురం ముందంజలో ఉండటంతో పార్వతీపురంలో పెద్ద బహిరంగసభను ఎమ్మెల్యే జోగారావు నిర్వహించారని తెలిపారు. దీనికి పార్టీ పరిశీలకులు శోభాహైమావతి నియోజకవర్గంలోని మూడు మండలాల ప్రజా ప్రతినిధులు, పురపాలకసంఘం ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వాలంటీర్లు పెద్దసంఖ్యలో హాజరుకావడం చూస్తే వైఎస్సార్సీపీ ప్రభంజనం సృష్టిస్తోందన్నారు. రానున్న సాధారణ ఎన్నికలలో ఘన విజయం సాధించడం ఖాయమని వారంతా తెలిపారు. ముగింపు సభతో బెలగాం, పార్వతీపురం, పాత బస్ స్టాండ్ వరకు పట్టణం కిటకిట లాడింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర - రేగిడి : రేగిడి ఆమదాలవలస మండలం పెద్దశిర్లాం గ్రామానికి చెందిన రాజాన రాంబాబు కుమార్తె యోజిత అనారోగ్యం కారణంగా విశాఖ పట్నంలో ట్రీట్మెంట్ జరుగుతున్న విషయం విధితమే. శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్ బాబు సిఫారసు మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. రెండు లక్షల 20వేలు మంజూరు చేసి వారి కుటుంబం సభ్యులకు శనివారం చెక్కును అందజేసినట్లు వైస్ ఎంపీపీ టంకాల అచ్చంనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## గురమ్మ ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే బడికొండ

విశాలాంధ్ర - పూసపాటిరేగ : మండలంలో గల కందివలస గ్రామంలో శ్రీశ్రీశ్రీ గురమ్మ అవ్వ బోనం పేరంటాలు కోవుల 14వ వార్షికోత్స వాలు కన్నుల పండుగగా శనివారం జరిగాయి గ్రామంలో గల ప్రజలందరూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే పడకొండ అప్పలనాయుడు మరియు ఉత్తరాంధ్ర తిరగ సంఘం నాయకులు పల్లంటి వెంకట రామారావు దొర (పి.వి.ఆర్) ఇలాంటి నాయకులు ముఖ్య అతిథులుగా వచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించి ఉత్సవాలు నిర్వహిస్తున్న పిడుగు చిట్టిబాబు, అప్పలకొండ, లా ఆతిథ్యాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు టిడిపి నాయకులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - సీతంపేట : సీతంపేట మండల కేంద్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో రూ 6 కోట్ల రూపాయలతో ఆలయ నిర్మాణం మరియు కళ్యాణమండపం నిర్మించి వైభవంగా ప్రారంభ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. 29వ తేదీ శనివారం నుండి 4వ తేదీ వరకు మహా సంప్రోక్షణ కార్యక్రమం, మొదటి రోజు ఆలయం అంకురార్పణం, 30వ తేదీ వాస్తు హోమం, మే 1వ తేదీ యాగశాల వైదిక కార్యక్రమాలు, 2 వ తేదీ యాగశాల వైదిక కార్యక్రమాలు హారతి కార్యక్రమం, మూడవ తేదీ విగ్రహ స్థాపన, 4వ తేదీ సుప్రభాతం, యాగశాల కైంకర్యం, మహా పూర్ణహుతి, యాత్ర దానం, కుంభ ప్రదక్షణ కార్యక్రమాలు నిర్వహింపబడునని టిటిడి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గుణ భూషణ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకి తీర్థ ప్రసాదాలను అందించారు.

## సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - బొబ్బిలి : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీలో సభ్యత్వం తీసుకుని జిల్లా వ్యాప్తంగా భూ పోరాటాలు చేసి పోలీసుల లాఠీలు తూటాలను అనేక తప్పుడు కేసులకు భయపడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తూ బడుగు బలహీన వర్గాల భూమలేని నిరుపేదలకు ప్రభుత్వ అటవీ భూములు ఆక్రమణ చేసి పేదలకు పంపిణీ చేసి, మరోవైపు ఏపి సివిల్ సప్లై హమాలీ కార్మికుల హక్కుల కోసం అలుపెరగని ప్రజా పోరాటాలు చేసి హక్కుల సాధన కోసం పోరాటాలు చేసి నేటికి ఐదు దశాబ్దాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా. సిపిఐ పార్టీలో యువతరానికి ప్రోత్సాహం కల్పించిన సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ , సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు కి పట్టణంలో కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్, అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి బోను రవికుమార్ తదితరులు కామ్రేడ్ కామేశ్వరరావు సేవలను కొనియాడారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## ఒంటరి మహిళలకు హైజనిక్ కిట్లు ఉచిత పంపిణీ

విశాలాంధ్ర - మెంటాడ : మండలంలోని పెదమేడపల్లి గ్రామంలో యూత్ అండ్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హెచ్ ఎస్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో 100 మంది నిరుపేద ఒంటరి మహిళలకు హైజినిక్ కిట్లను ఉచిత పంపిణీ చేశారు. అలాగే మరో 300 మంది పిల్లలకు వాటర్ బాటిల్లను అందించారు. పెదమేడపల్లి, పులిగుమ్మి, కూనేరు, పోరాం తదితర గ్రామాలకు చెందిన ఒంటరి మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు ప్రసాద్, గౌరీ తోపాటు హెచ్ ఎస్ ఫౌండేషన్ ప్రతినిధులు రోజా రమణి సాంబమూర్తి ఒంటరి మహిళలకు, పిల్లలకు హైజనక్ కిట్లు, వాటర్ బాటిల్ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద ఒంటరి మహిళలకు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థ లు సేవా కార్యక్రమాలు చేపడుతున్నా యని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం హెచ్ ఎస్ ఫౌండేషన్ నిర్వాహకురాలు రోజా రమణినీ గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చప్ప ప్రభావతి, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది, హెచ్ ఎస్ ఫౌండేషన్ సిబ్బంది, రెడ్డి శ్రీనివాసరావు, కిలాడ రాము, ఎడ్ల గోవిందరావు, వజ్రపు శ్రీనివాస్ రావు, ఎంపీపీ స్కూల్ (రెగ్యులర్) ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ పార్టీ అధికారంలోకి రావాలి

విశాలాంధ్ర - డెంకాడ : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి నెల్లిమర్ల నియోజకవర్గం అన్నారు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శనివారం డెంకాడ గ్రామంలో పార్టీ నాయకుల పర్యటించారు ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమంలో బంగార్రాజు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని 30 ఏళ్ల వెనక్కి తీసుకు వెళ్లారని ఆరోపించారు వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు ఈ కార్యక్రమంలో డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ రావు డెంకాడ మండల పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కరరావు విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణీరాజు మాజీ సర్పంచ్ కొయనేని రమణ డెంకాడ మండలం రైతు అధ్యక్షులు బంటుపల్లి రామునాయుడు మాజీ పీహెచ్సీ చైర్మన్ దంతులూరి ప్రదీప్ రాజు మాజీ నీటి ఆనకట్ట ఛైర్మెన్ కలిదిండి రంగరాజు మాజీ ఎంపీటీసీచలుమూరి మహేశ్ , ఎంపీటీసీ కొరాడ కుమారి గ్రామ పార్టీ అధ్యక్షులు సబ్బవరపు పైడినాయుడు తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి పలువురికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర - రేగిడి : విజయనగరం జిల్లా రేగిడి ఆమదాలవలస మండలం కొడిశా గ్రామ సమీపంలో శనివారం రాళ్లతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తా పడి అంబాకండి గ్రామం కు చెందిన నిదురి అచ్యుత రావు (60) , పాలవలస అప్పలనాయుడు (57) తీవ్ర గాయాల పాలయ్యారు. అటుగా వెళుతున్న రేగిడి మండల కళ్యాణ్ చక్రవర్తి గారు 108 కు సమాచారం అందించగా హుటాహుటిన 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని ఈఎంటి మీసాల ఈశ్వరరావు ప్రధమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం రాజాం లో ఉన్న ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. 108 సిబ్బంది మీసాల ఈశ్వరరావు, ఉత్తరవల్లి అనిల్ కుమార్ లు ఉన్నారు.

## బండరాళ్లతో తల పగలు కొట్టి హత్య చేసిన దుండగులు

విశాలాంధ్ర - రామభద్రపురం : ఒక వ్యక్తిని దారుణంగా హత్య చేసిన సంఘటన శనివారం వెలుగు చూసిందని బొబ్బిలి రూరల్ సీఐ తిరుమలరావు ఎస్సై సురేంద్ర నాయుడు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం బుచ్చెం పేట గ్రామానికి చెందిన సాగి వెంకట రమణ35 సంలు రావి వలస పంచాయతీ మధుర గ్రామమైన పంచమామిడివలస, సీత గుండమ్మ యాత్ర గుడి దాటిన తర్వాత కొండమీద ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వెంకటరావును శుక్రవారం అతి కిరాతకంగా బండరాళ్లతో బలంగా తలపై మోదడం వలన తల పగిలిపోయి ఘటనస్థలంలోనే మృతి చెందాడని తెలిపారు. ఈ హత్య ఇద్దరూ లేక ముగ్గురు వ్యక్తులు కలిసి చేసినట్టుగా ఆనవాళ్లు కనిపిస్తున్నాయని అన్నారు. హత్య ఎందుకు చేశారు ఎవరు చేశారు పూర్తి వివరాలు నిందితులు దొరుకుతాయి గాని చెప్పలేమని అన్నారు. విజయనగరం నుంచి క్లూస్, టీం, పోలీస్ జాగిలాలతో నిందితుల కొరకు గాలింపు చర్యలు ముమ్మరంగా చేపడుతున్నామని తెలిపారు. నిందితుల ఆచూకీ త్వరలోనే గుర్తిస్తామని అన్నారు. హత్యకు గల కారణాలు తెలి రాలేదని వెల్లడించారు. గ్రామ వీఆర్వో మండంగి వెంకట్రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలు అమ్మ లాంటివి : రోటరీ క్లబ్ అధ్యక్షులు జేసి రాజు

విశాలాంధ్ర - బొబ్బిలి : ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని అందించే అమ్మ లాంటివని నారాయనప్ప వలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు అన్నారు. శనివారం పాఠశాలలో తల్లి దండ్రులు సమావేశాన్ని పేరెంట్ కమిటీ చైర్మన్ ఎల్లమ్మ అధ్యక్షతన నిర్వహించారు. అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లులు హాజరైన ఈ సమావేశం లో పేరెంట్ కమిటీ మెంబెర్ కన్వీనర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె సి రాజు కమిటీ చైర్మన్ ఎల్లమ్మ విద్యార్థులకు వారి తల్లిదండ్రులు సమక్షంలో ప్రగతి నమోదు పత్రాలను అందించారు అనంతరం ప్రతి తరగతిలో మొదటి మూడు స్థానాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానో పాధ్యాయులు జె సి రాజు సుమారు 4 వేల రూపాయలు విలువు గల ప్రోత్సాహకాల ను విద్యా ర్థులకు అంది ంచారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతర రోటరీ క్లబ్ అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు జె సి రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వ అందిస్తున్న పథకాలు, సమకూరుస్తున్న వసతులను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నమన్నారు. సీబీఎస్ఈ పాఠ్యపుస్తకాలు, ఆంగ్ల మాంద్యం లో బోధన, వత్తిడి లేని విద్యావిధానం, మంచి భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, క్రీడలకు ప్రాధాన్యం, డిజిటల్ బోధన, విద్యార్థి కేంద్రీకృత బోధన, మదింపు పరీక్షలు ఇవన్నీ ప్రభుత్వ పాఠశాలలు అందిస్తున్నా మన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు కు చదవటం మాకిష్టం అనే కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భానుప్రకాశ్, శ్రీనివాసరావు, మురళి, రామ చంద్ర రావు, మహేష్ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## లారీ డ్రైవర్‌పై యువకులు దాడి ...రూ.50,000 చోరీ

విశాలాంధ్ర - బెలగాం : లారీ డ్రైవర్ పై యువకులు దాడి చేసి రూ.50,000 చోరీకి గురైన సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా కొత్తవలస మండల కేంద్రానికి చెందిన బూడి వెంకటేష్ లారీ డ్రైవరుగా రొంగల నాయుడు వద్ద పని చేస్తున్నాడు. శుక్రవారం కొత్తవలస నుండి 77787777పార్వతీపురం మార్కెట్ యార్డుకి ఖాళీ లారీని తెచ్చి యార్డు లోపల పశువులను లోడు చేసుకొని లోపల నుండి మెయిన్ రోడ్డుకు వస్తుండగా గేటు దగ్గర ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పై కూర్చొని వెంకటేష్ ను చూసి ఎక్కడెక్కడి నుండో పెద్ద లారీలను తీసుకొని వచ్చి కరెంటు వైర్లు తెంపేస్తున్నారని తిట్టాడు. అంతట సదరు వ్యక్తితో ఎందుకు అన్నా నన్ను తిడుతున్నావు నా వలన వైర్లు తెగలేదని వెంకటేష్ చెప్పడంతో ఆ ప్రక్కనే ఉన్న మరికొంతమంది కుర్రాళ్ళు కలుగ చేసుకొని వచ్చి మాకే సమాధానం చెబుతావురా అని చేతులతో కొట్టి బయటకు లాగి లారీ కేబిన్ స్టీరింగ్ ప్రక్కన బాక్స్ లో ఉన్న పశువుల ఓనర్ అయిన కోట సింహాద్రి ఇచ్చిన రూ.50,000లను సదరు వ్యక్తులలో ఎవరో దొంగిలించారు. వెంకటేష్ ను రోడ్డుపై చేతులతో కర్రతో సాయంత్రం కొట్టడంతో పైకి కనిపించని గాయాలయ్యాయి. గమనించిన స్థానిక ఆటో డ్రైవర్లు గాయపడన వెంకటేష్ ను ఆటోలో తీసుకొని వచ్చి పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో జాయిన్ చేసారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

## జెఈఈ-నిట్ లో 6 సీట్లు సాధించిన ఆర్కేకళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురంలో మునుపెన్నడూ లేనివిధంగా కార్పొరేట్ కళాశాలలకు దీటుగా పార్వతీపురం ఆర్కే జూనియర్ కళాశాల విద్యార్థులు ఐఐటి అడ్వాన్స్ పరీక్షలలో 20 మంది విద్యార్థులు క్వాలిఫైడ్ స్టూడెంట్లు పాల్గొనగా అందులో 11మంది విద్యార్థులు క్వాలిఫై అయినట్లు కళాశాల కరెస్పాండెంట్ పూడు రామకృష్ణ తెలిపారు. ఈసందర్భంగా కళాశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా కళాశాలలో ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు ఐపిఈ సిలబస్ తో పాటు జెఈఈ (మెయిన్స్) కోచింగ్ తీసుకున్న విద్యార్థులలో ఆరుగురు విద్యార్థులు ఇటీవల విడుదలైన జెఈఈ -2023 నిట్ జాతీయ పరీక్ష ఫలితాలలో గణనీయమైన ర్యాంకులతో పాటు సీట్లను సాధించనున్నట్లు తెలిపారు. పార్వతీపురంలో మునుపెన్నడూ లేనివిధంగా కార్పొరేట్ కళాశాలలకు దీటుగా జెడ్.ఎఫ్.టి.బి (జోనల్ ఫాస్ట్ ట్రాక్ బ్యాచ్) ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే ఆ ర్యాంకు సాధించడం తమ అధ్యాపకుల విద్యార్థుల కృషి ఫలితంగా సాధించినట్లు తెలిపారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో నారాయణ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఎన్టీఏ వారు ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో విశాఖపట్నం నారాయణ కళాశాలలో చదువుతున్న విజయనగరం కి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఉత్తరాంధ్ర డిజిఎం, డీన్ వి హనుమంతరావు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా ఏజీఎం విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఎస్ మౌనిష నాయుడు 142 ర్యాంకు, ఎల్ అనన్య 349, ఎం అనుశ్రీ 427, సి వి యశ్వంత్ 785, కే వంశీకృష్ణ 814, ఎం హేమేష్ బాబు 1176, పి సాత్విక 1188, ర్యాంకులతో పాటు మరెన్నో ఉన్నత ఫలితాలు సాధించాలని తెలియజేశారు. నారాయణ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు నిరంతరం ఉన్నత విజయాలు సాధించడం అభినందించదగ్గ విషయం అన్నారు. రానున్న కాలంలో విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు .ఇంతటి విద్యాలను సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు